# ఆంధ్రభూమి

11-3-1962 ఆదివారం


# వివిధ వ్యాసావళి

## "దుశ్శాసన నిశ్వాసం"

భానుమతీదేవి మందిరం
సాయం సమయం
ప్రవేశం చింతానిమగ్నుడైన
దుశ్శాసనుడు
(మానసిక వ్యధననుభవిస్తూ)

ఏమి నా దౌర్భాగ్యం! పరమ పవిత్రమగు యాజ్ఞసేనినికొప్పుబట్టీఈడ్చుకు రమ్మని అన్నగారి అజ్ఞ!! వదిన తల్లితో అవమానమైంది! పెద్దవదిన భానుమతీదేవి గారి సమక్షంలోనే నేనీ అత్యాచారం జరపవలసింది!! ఆమె నన్నీ దౌష్ట్యం జేయినిచ్చి చూస్తూ ఊరుకుంటుందా పాపమా ఇల్లాలు ద్రౌపది పరమ సాధ్వి! ఇంటికి అతిథులు ఎవరు ఏవేళ వచ్చినా లేదనకుండా విసుగుకోకుండా ఆదరిస్తుంది! పరరాజు, ఆ జన్మ శత్రువు బలవంతుడై పతుల ఎదుట తనను అవమాన పరచటం భరించలేక పరాభవాగ్నిలో కుమిలికుమిలి ఏ అఘాయిత్యానికి ఒడిగట్టుతుందో!! ఒక వంక చేయరాని అకృత్యం, ఒకవంక దాటరాని అన్నగారి ఆజ్ఞ! ఈశ్వరా, ఎంత ఇరుకున పెట్టినావు దేవా? ఈ అపయశస్సు ఒడిగట్టుకోటానికి నేనేం పాపం చేశాను?

ఆడవదుచు కంటి నీరు బొట్టు పట్టింట పడ్డయిల్లు భస్మమౌతుందట మరి నావల్ల నూరుగురు సంతానంతో కళకళలాడుతున్న కౌరవకులం సర్వనాశనం కావలసిందేనా?

అన్నగారి ఆజ్ఞను తిరస్కరిస్తే? వద్దు. వద్దు — ఆపని నేను చెయ్యలేనిది! పసితనమంచీ లక్ష్మణకుమారుడి కన్న అల్లారు ముద్దుగా నన్ను పెంచి పెద్దచేసి చతుస్సముద్ర ముద్రిత ధరావలయాని కంతకూ యువరాజును చేసినాపోట వచ్చినమాట నల్లా శాసనంగా ప్రకటించి నాదుశ్శాసన నామానికి సార్థకత్వంకలిగించాడే అటువంటి ప్రేమమూర్తి అజ్ఞకు అడ్డుచెప్పడమా? కృతఘ్నత మహాపాపం!! అన్న దుశ్చర్య పరికట్టజూచి విఫలుడై విడిచి వచ్చిన విభీషణుడికి విశ్వాస విహీనుడన్న దుర్యశస్సు తప్పలేదు, లక్ష్మణ అన్న అజ్ఞ అని ఎరిగిన తక్షణం అబల అని సంకోచించకుండా ముక్కు చెవులు తరిగివేశాడు!! మంచి చెడ్డలతో నాకు నిమిత్తంలేదు అన్నగారి అజ్ఞ నెరవేర్చటమే నా కర్తవ్యం. ప్రాణంపోయినా సరే!

ఔను! భీమసేనుడు పామాన్యుడు కాడు. అన్న గారి మాట జవదాటలేక తలవంచుకున్నాడు కాని అతను తలచుకుంటే ఆ క్షణాన నానెత్తురు త్రాగే వాడు!! అమ్మమ్మో! క్రోధం కక్కుతున్న ఆచూపు తలుచు కుంటే గుండె పగిలిపోతున్నది!! ఏనాటికైనా అతనంతవని చేసితీరుతాడు!!! ఎవరు నాకు దిక్కు? ఎవరికిచెప్పుకోను నా విషమ పరిక్షను? పెద్దవదిన కాళ్ళు పట్టుకొని అన్నగారి ఆజ్ఞ ఉపసంహరింప జేయమని బతిమాలనా! చ్చ! ప్రయోజనం లేదు!! చండశాసనుడైన ఆ రారాజు ఆరు నూరైనా తన పట్టు విడువడు. దెబ్బతిన్న పెద్దపులి వేటకాన్ని ప్రాణాలతో విడవడు అన్నగారి ప్రతీకార వాంఛ అడ్డు లేనిది!!! (శూన్యంలోకిచూచి నిట్టూరుస్తూ) ఆదినం మయ సభలో హాస్యమాడి అన్నగారి అభిమానాన్ని రెచ్చగొట్టి ఎంతపనిచేశావు వదినా! నిప్పుతోనా నువ్వు చెలగాటమాడేది! మీ యిద్దరి తొందరపాటు వల్ల మహాభారత యుద్ధంలో మా అనువులకు ఎసగు సిద్ధం రణ యజ్ఞం జరిగితీర వలసిందే! తప్పదు!! ఆ మహా యజ్ఞానికి నేనే యజ్ఞపశువును! నీ తల నీలాలే నా మెడకు ఉచ్చులు!!

అన్నయ్యా! పాలకుల శాంతి భద్రతలు పాలితుల స్నేహ సౌహార్దాల మీదనే ఆధారపడి వుంటవనే నగ్నసత్యం రాజనీతిజ్ఞులైన తమకు ఎరుగని విషయమా? అందుబాటులో వున్నదని కోరివితో తల గోకుక్కుంటాయా?? అది శౌర్య మనిపించుకుంటుందా? అతివను ఆరడి పెట్టటం అఖిల రాజన్యుల ఆమోదం పొందుతుందా? దురభిమానం మానవుణ్ని అంతఃకరణకు దూరం చేస్తుంది గదా! పండిత ప్రకాండులు పరతత్వవేత్తలు నిండు పేరోలగంలో పెదవి మెదప సాహసించరాని అన్నగారికి దాసుణ్ని నేనేమని విన్నవించగలను? అన్నగారి ఆజ్ఞను శిరోధార్యంగా నెరవేర్చటమే నా విధి! నా దురదృష్టి కాకపోతే ప్రాతిగామిచేత కబుదు పంపినప్పుడే వోదిన తన బావగారి మాటను పాటించి వుండకూడదూ? అత్తమామల చరణదర్శనం అతివలకు తప్పా?

కండకావరంతో కళ్ళు మూతపడి ఆకార్య మాచరించాలని ఆబాలగోపాలమూ నవ్వుకోరూ? ఈ అపప్రథ ఎలా భరించను? యథార్థం వివరు తెలుసు కుంటారు? రాకానికి చెవులే కాని కళ్ళులేవు! యవ్వరాజ్య పాలనలు యశస్సు గడించ గలగటం పిన్నాయనగారికే చెల్లింది! ఆ యోగ్యతకు నేను నోచుకోలేదు!!

మామయ్య మాయదారి పాచికలే ఈ మహా సర్దానికి కారణం! మయసభలోని యింద్రజాలం చూచి దిగ్భ్రాంతుడైన అన్నగారు అతిథియైన తిమ్మిద్రౌపది హాస్యమాడి నందుకు అవమానదగ్ధుడై ప్రాయోపవేశంచేసి ప్రాణత్యాగం చెయ్యబోతుండగా అరచేతులో వైకుంఠ చూపి ఆత్మహత్య ఆపించాడు మామయ్య! ఈ పాచికలతో మా అదృష్టాన్ని మూడు పువ్వులూ ఆరు కాయలూ చేసి మమ్మల్ని ఉఱ్ఱి తవ్వి బ్బులయ్యేట్టు చేసి ఏమరు పాటున గోతిలోకి యీడ్చి కురువంశనాశనం చెయ్య దలచుకున్నాడు గావును!! తన తండ్రికి యాపజ్జీవ కారాగారం విధించినందుకు అన్నగారిని హతమార్చి పగతీర్చు కునేందుకి పన్నాగంపన్నాడు గావును! ఆ యన్నని ఏం ప్రయోజనం? నల్లనివి నీల్లూ తెల్లనివి పాలూ అని నమ్మే గంగిగోవు వంటి అన్నగారి అదృష్టాన్నను కోవాలి గాని! పొడవులతో వైరంమానుకో అన్నయ్యా అని బతిమాలి చెప్పాను. అభిమానం కోసం ప్రాణాన్ని లెక్కచెయ్యని అన్నయ్య నామాట మన్నించాడు కాదు పెద్దవాడైన మామయ్యతోనూ కృతఘ్నుడైన కర్ణునితోనూ మంతనాలాడి యీ గతికి తీసుకువచ్చారు పరిస్థితులను! చిన్నవాడివి నీకు తెనియ దుండమని నా వాయి కట్టివేశారు!! ఏంచెయ్యను? నామాట వినిపించుకునే దెవరు?? నలుగురి పాపాలను చూస్తున్న వాడు పంచమహాపాతకులలో ఐదో వాడుట! అలాగే నోరు లేని నేను దుష్టచతుష్టయంలో నాలుగో వాణ్ణిగా ప్రసిద్ధి పొందాను!

అన్నగారి యోగ్యతలకు కొదువా? అర్థుల ఆర్తిచూచి అమ కంపాన్వితులైన అన్నగారి ఆర్ద్రి దృక్కులకు రాళ్లుకరిగి రత్నాలుగా మారినై ఆయన హస్త స్పర్శతో! రాజ్యం నలుమూలలా రాత్రిం బవళ్లు గాలించి ఎవరికి ఏ ఆపద వొచ్చినా తక్షణం ఆదరించమని నన్ను తరిమేవారు 'పాలితుల వ్యధపాలకులకు జయంకాదుతమ్ముడూ' అని హెచ్చరించి!! ఆదమరిచి హాయిగా నిద్రిస్తున్న ఐదుగురు అమాయకులు లాక్షాగృహంతో అగ్నికి ఆహుతి ఐనారని విన్నప్పటికి అన్నగారి పరితాపము నలిలేకానిది!! మరదళ్ళను చెల్లెలు దుస్సలకన్న మిన్నగా ఆదరించిన పరమ పూజ్యుడు!! ఎన్నిఉండి ఏంప్రయోజనం ఒక్క దురభిమానంచాలదూ సర్వసుగుణాలనూ తుడిచి వెయ్యడానికి?

(ఆలోచిస్తూ చెయ్యనా, మాననా? కర్తవ్యతా మూఢుణ్ణై ఎంత అతోచించినా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాను, అబలను హింసించటంకంటె ఆత్మహత్య మంచిదేమో!..... ఛీచీ! అది మహాపాతకం!! ఛీరువులూ స్త్రీలూ చేసేపని అది!!! ఉత్తమ రాజకులంలో పుట్టి సర్వ సర్వంసహా మండలానికి యువరాజైన నాబోటి వీరుడు చేయదగ్గ పనికాదది! భ్రాతృవాక్య పాలనంలో ప్రజ్వరిల్లిన మహాగ్నికి భస్మమైపోవటమే పరమోత్కృష్టమైన పని!!! ఒక నియమానికి కట్టుపడి చేసేపనిలోని పాపపుణ్యాలు మనస్సును బాధించవు. దేహికి అసలే అంటవు. రావణ తపోభంగానికి మాతృమూర్తి మైన మండోదరిని కొప్పుబట్టి యీడ్చిలెచ్చిన అంగదుడికి అంటని పాపం నాకు కలుగుతుందా?. కలిగితే కలగనియ్యి, ఆనందంతో ఆహుతి ఐపోతాను, అదిచూచి ఐనా అన్నగారి మతం మారితే అదృష్టవంతుణ్ణే!!

పెద్ద వదిన వస్తున్నట్టుంది, గుండె రాయిచేసుకుని అన్నగారి ఆజ్ఞ నివేదిస్తాను దైవనిర్ణయం ఎలాఉంటే అలా ఒరుగుతుంది నేను నిమిత్తమాత్రుణ్ణి.

శ్రీకృష్ణా, దీనబాంధవా! శివకేశవ సంభూతా!! అన్నగారి కోపావేశం నాంకా ఏమేమి అత్యాచారాలను ఆదేశిస్తుందో కర్తవ్యపాలనతో నావల్ల ఇతరులకు కలగనున్న అపమానాలూ ఒక గంట కనిపెట్టి రక్షించు. అంతే నిన్ను నేను వేడుకునేది ప్రాణరక్షణకు బిచ్చమెత్తే పిరికిపందనుకాను నాచేతులలో ఒక ప్రాణికి హింసతప్పితే నాకు పరమ సంతోషం కౌరవ వంశాకురం, అభంశుభం ఎరగని పసిబిడ్డ లక్ష్మణకుమారుడు పిమేనల్లుడు అభిమన్యుడి వంటివాడు హాణ్ణన్నా పదికాలాలపాటు ఎతికించు మాకిన్ని సీళ్లు విడుస్తాడు! అలానన్నా యీ నికృష్ట జన్మకు ఉద్గతి కలుగుతుంది!!!

దుశ్శాసన నిశ్వాసము
(గ్రాంథిక ఛాయ)
భానుమతీదేవి మందిరము.

ప్రవేశము చింతా నిమగ్నుడైన దుశ్శాసనుడు,

అయ్యో! ఏమీ నా దౌర్భాగ్యము! పరమ పవిత్రయగు యాజ్ఞసేనినికొప్పుబట్టి యీడ్చుకొని రమ్మని అన్నగారి యాజ్ఞ! వదిన తల్లివంటిదికదా? పెద్ద వదిన భానుమతీదేవి సమక్షముననే నేనీ యత్యాచారము జరుప వలసినదిగా! ఆమె నాయీ దౌష్ట్యమును చూచుచు సహించి యూరకొనునా?

పాపమా యిల్లాలు ద్రౌపతి పరమ సాధ్వి ఇంటికతిథులెవరేవేళ వచ్చినను లెదనక శ్రమకోర్చి ఆదరించునే! పరరాజును, ఆజన్మశత్రువును బలవంతుడైన పతుల యెదుట తన నవమాన పరచుట భరింపజాలక పరాభవాగ్నిలో కుమిలి కుమిలి ఎట్టి సాహసమున కొడిగట్టునో గదా? ఒకవంక చేయరాని యకృత్యము, వేరొకవంక దాటరాని అన్నగారియాజ్ఞ ఈశ్వరా! నన్నెంత ఇరుకున పెట్టితివయ్యా! ఈ అపయశస్సు నొడిగట్టుకొన నేనేమి పాప మొనర్చితిని?

అతివ కంటినీరు బొటనట్టింట బడిన యిల్లు భస్మమగునందురే, నామూలమున నూర్గురు సంతానముతో కళకళలాడు కౌరవకులము సర్వనాశనము కావలసినదేనా?

అన్నగారి ఆజ్ఞను తిరస్కరించిన?— వద్దువద్దు, ఆపని నేను చేయరానిది! పసితనమునుండి లక్ష్మణ కుమారుని కన్న మిన్నగా నల్లారు ముద్దుగ నన్ను పెంచి పెద్దచేసి చతుస్సముద్ర ముద్రిత ధరావలయమున కంతకును యువరాజు నొనర్చినా నోటవచ్చెడి మాటనెల్ల శాసనముగా ప్రకటించి నా దుశ్శాసన నామమునకు సార్థకత కలిగించెనే అట్టి ప్రేమైకమూర్తి ఆజ్ఞకా నేనడ్డుచెప్పవలసిపది? కృతఘ్నత మహాపాపము!

అన్న దుశ్చర్య నరికట్టజూచి విఫలుడై విడిచివచ్చిన విభీషణునకు విశ్వాసవిహీను డన్న దుర్యశస్సు తప్పలేదు!

అన్నమాట జవదాటని లక్ష్మణుడు నిద్రాహారములు మాని పదునాలుగేండ్లు శుశ్రూష యొనర్చి చరితార్థుడయ్యెను అన్న ఆజ్ఞయని యెగిరిన తక్షణము అబలయని సంకోచింపక ముక్కు చెవులు తరిగివేసినాడు! మంచిచెడ్డలతో నాకు నిమి త్తములేదు. అన్నగారి ఆజ్ఞ నెరవేర్చుటయే నా కర్తవ్యము- ఆ ప్రయత్నమున నా ప్రాణము పోయినను సరియే!

ఔను! ప్రాణము పోవల సినదే భీమసేనుడు సామాన్యుడు కాడు!!! అన్నగారి మాటకు కట్టుపడి తలయొగ్గెనుకాని యాతడు తలచుకొనిన నాక్షణమున నా నెత్తురు త్రాగియుండెడి వాడే! అమ్మమ్మో! క్రోధము వెలిగ్రక్కు నాయరుణా పొంగము తలచినంత నా హృదయము వ్రయ్యలగుచున్నది! ఎన్నటికైన నాతడంత పని చేసి తీరును! ఎవరునాకు దిక్కు? ఎవరికి చెప్పుగొందును నాయీ విషమ పరీక్ష యిట్టిదని? పెద్దవదిన కాళ్లు పట్టుకొని ఎట్టిన నన్నగారిచే దన యాజ్ఞ నువసంహరింప జేయుమని బ్రతిమాలుదునా?—వ్వ! ప్రయోజనముండదు! చండశాసనుడైన యారారాజునూరైనను దనపట్టు విడువడు!! గెబ్బతినిన దెబ్బలి విలుకానిం బ్రాణములతో విడుచునా! అన్నగారి ప్రతీకార వాంఛ్ఛ యడ్డులేనిది!

(శూన్యములోనికి జూచి నిట్టూర్చుచు) నాడు మయసభలో హాస్యమాడి అన్నగారి యభిమానమును రెచ్చగొట్టి ఎంతపని చేసితివి వదినా! నిప్పుతోనా నీవు చెలగాటమాడునది?? మీ యిద్దరి తొందరపాటు వలన నుహాభారత రణము జరుగనున్నది! అందు మా అనువులకెల్ల నెసరుసిద్ధము!! రణయజ్ఞము తప్పక జరిగి తీరును. ఆ మహాయజ్ఞమునన్నే నే యజ్ఞ పశువును! నీ కేశపాశమే నన్ను యూపమునకు గట్టు త్రాడు,

అన్నయ్యా! పాలకుల శాంతి భద్రతలు పాలితుల స్నేహ సౌహార్దముల మీదనే ఆధారపడి యుండును సగ్నసత్యము రాజనీతిజ్ఞులైన తమ రెరుగని విషయమా? అందుబాటున సున్నది కదాయని యెవరేని కొరవితో తల గోకుకొందురా? అట్లొనర్చుట శౌర్యమనిపించుకొనునా? అతివ నారడిపెట్టుటఖల రాజన్యులయామోదము నందుకొను పనియేనా? దురభిమానము మానవుని మృగముగ నంతఃకరణ శూన్యునిగ నొనర్చును గావలయును! పండిత ప్రకాండులును పరతత్వవేత్తలును నిండు పేరోలగమున పెదవి మెదప సాహసింపరాని దుర్నిరీక్ష్యుడగు నన్నగారికి దాసుడను నే నేమని విన్నవింపగలను? వారి ఆజ్ఞను శిరోధార్యముగ నెరవేర్చుటయే నావిధి!

నాదురవిధి కాకున్న ప్రాతిగామిచే కబురంపినప్పుడే వధూనిక ద్రౌపది తన బావగారి మాటను మన్నించి యుండగూడదా! అత్తమామల చరణ దర్శన

(మిగతా రేప పేజీలో)



సోవియట్ యూనియన్‌లోని 'మాట్రియోష్కా' బొమ్మలు ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందాయి. పిల్లలకు ఆ బొమ్మలంటే ప్రాణం. విదేశీ యాత్రికులు వాటిని పదిలంగా దాచుకుంటారు

బాలబాలికల అభిరుచులు కాలంతోపాటు మారుతుంటాయి. ఆధునిక కౌశల్యంతో బొమ్మల తయారికి కొత్త కొత్త వస్తువులను కనిపెడుతున్నారు.

మాస్కోలోని పోలియో తెలిన్ బొమ్మల ఫ్యాక్టరీలో రకరకాల బొమ్మలు తయారు చేస్తారు. గత సంవత్సరం వివిధ రకాలలో పన్నెండు లక్షల బొమ్మలను ఆ ఫ్యాక్టరీ తయారు చేసింది.

ఇక్కడ తయారైన బొమ్మలు బ్రిటన్, ఫ్రాన్సు, ఇండియా, జపాన్, అమెరికా యితర దేశాలకు ఎగుమతి అవుతాయి.

బ్రస్సెల్స్‌లో జరిగిన ప్రపంచ బొమ్మల ప్రదర్శనంలో ఈ ఫ్యాక్టరీలో తయారైన వాటికి కాంస్యపతకం లభించింది.

కళలు: ధ్యేయము

## 'సత్యం, శివం, సుందరం'

—వెర్గీ అనెనిన్

"కవితలకూ, కమ్మని పాటలకూ పుట్టిల్లు మానవకమ్యూనిస్టు మానవ సమాజం" అనన్నారు వ్లాదిమిరు మయకోవ్‌స్కీ. రష్యన్ అరణ్యం, అన్న లియోనిద్ లియొనోవ్ నవలలోని నాయిక-పోల్యావిఖ్రోవా ఆశావాన్నే ఇలా వ్యక్తంచేస్తుంది, "కమ్యూనిజం అన్నది జాఖానావారణకు అవతరించిన దని నా నమ్మకం. అన్యాయం. దౌష్ట్యం ఆ కృతి అంటూలేనిదీ. అసహ్యకరమైనది పరిధిదీ అంతరించిపోవాలి. మిగతా విషయాలటుంచి కమ్యూనిజం ప్రతివిషయంలోని జౌన్నత్యాన్నీ సౌందర్యాన్ని కళ్లకుకట్టి చూపుతుందని అంటేఅత్యోక్తి ఏమిలేదు"

ఈనాడు కమ్యూనిజం అన్నది ఆత్మీయ విలువలకు, నిండుదనానికి. చక్కదనానికీ, సమృద్ధికీ. పుష్టికీ. తుష్టికీ ఒక ఆదర్శపథాన్ని చూపుతున్నది.

సోవియట్ దేశకమ్యూనిస్టుపార్టీ ఇరవైరెండవ మహాసభ యిచ్చిన కొత్త కార్యక్రమంలో మూర్తిమంతమవుతున్నది ఈ ఉదాత్త భావుకతే.

### సాంస్కృతిక విప్లవం

సలలైనదు సంవత్సరాలక్రిందట రష్యాలో మహత్తరమైన అక్టోబర్ విప్లవంవచ్చింది. అంతకుముసుపు ప్రజలకు దూరమైపోయిన విద్యావిజ్ఞానాలు - సంస్కృతులు, ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఆత్మికవిలువలు అందరికీ సిద్ధింపజేసే ఆ జ్ఞానగంగను జంటిటికీ మళ్లించటానికి సోవియట్ గ్రామిక ప్రజలు శక్తిసామర్థ్యాలనేకాదు. పెద్ద పెద్ద నీధులను మహత్తరత్యాగాల కోర్చి సమకూర్చి పెట్టవలసివచ్చింది. ఆ ప్రజలు ఇందుకోసం ఒక భగీరథ యత్నాన్ని కొనసాగించవలసివచ్చింది. జనాభాలో నూటికి 78 మంది చదువు లేని వారున్న దేశాన్ని, ఒక విజ్ఞానవేదికగా మార్చుకొనటం జరిగింది. ప్రజా విజ్ఞానవేత్తలు లక్షోపలక్షలుగా ప్రభవించారు. విజ్ఞానశాస్త్రం, సంస్కృతి ఈ రెండూ పరిజలకు రెండు కళ్లు, రెండు రెక్కలైనాయి.

విప్లవానికి పూర్వం - నిరక్షరాస్యతను, వెనుకబాటుతనాన్ని తుడిచిపెట్టాలంటే శతాబ్దాలు పడుతుందని పరిణులు, పెద్ద పెద్ద విద్యావేత్తలు చెబుతూవచ్చారు. మధ్యాసియా, కజకస్తాన్ ఎంత వెనుకబడిన ప్రాంతాలు - ఈనాడు అక్కడి పరిస్థితి ఏ విధంగా ఉన్నది? గుర్తుపట్ట శక్యం కానంతగొప్ప మార్పులువచ్చాయి, కజకస్తాన్‌లో జన సంఖ్యలో. పరిణి పదివేలమందికీ, టర్కీ పాకిస్తాన్ పశ్చిమజర్మనీలలో చదువుకుంటున్న వారికంటే ఎక్కువమంది చదువుకొంటున్నారు. కజకస్తాన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుగడిచిన పదిహేనేళ్లలో 82 మందికి డాక్టరేట్లను, 8000 మందికి విజ్ఞానశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీలను యిచ్చిందంటే - విజ్ఞాన వ్యాపకతను అర్థంచేసుకొనవచ్చు. చీకట్లు చిదిమి వెయ్యబడుతున్నాయంటే ఏమిటి? దారిద్ర్యం మృగ్యమై, న్యాయ్యం అవతరించి, అందరికీ ఒకే నవలోకన కలుగుతుంపటమంటే ఏమిటి? ఒక నవలోకం ఉదయించటం కాదూ మరి?

విజ్ఞానశాస్త్రం, సంస్కృతీ రంగాలలో ఇప్పుడు సోవియట్ దేశానికే ముందంజకాదని ఎవరంటారు? తారాపథాలను తొక్కివచ్చిన యూరీగగారిన్ గెర్మన్‌తితోవేల ఘనవిజయాలను ఎవరుకాదనగలరు అయినా ఈసాంస్కృతిక, విద్యా విప్లవం ఇంతటితో పరాకాష్టను అందుకొన్నటు భావించటం పొరపాటు. సోవియట్ సమాజం మరొక మలుపు తిరగటానికి, ఒక కొత్త దశలోకి అడుగు పెట్టటానికి ఆత్మిక, భౌతిక ప్రాతిపదికలు అపారంగా సృష్టించబడుతున్న బంగారు కాలమిదిరానున్నది కమ్యూనిస్ట్ శకం.

ఈ శకానికి మణిపూస మానవుడు మానవసౌకర్యం, శివంకరమైన, సుందరమైన బ్రతుకు దీనికి జీవగర్ర మనిషికి మనిషికి మధ్యన, నగరానికి పట్టణానికీ, పల్లెకూ మధ్యన మానవుడి మానసిక, దైహిక శ్రమకూ మధ్యన అంతరాలు బారిగిపోవాలి. జీవితం ఒక సరళ రేఖలా, రూపు దిద్దుకోవాలి మానవుడి అంతశ్శక్తులను, మ్మానవుడిలోని నిత్యనూతనత, శాంతి ప్రియతను, మంచితనాన్ని, లోపలుగున మానవుడి చేతలలో ప్రతిబింబితమయ్యేటట్టు, చెయ్యటానికి కళ ఒక సాధన, ఒక ఆయుధం కాదు అంతశ్శక్తుడవే కాబోతున్నది.

వస్తువును ఎన్నుకోవటంలో విపులత భావవ్యక్తీకరణలో ప్రత్యేకత- బహుళార్థ సాధన కమ్యూనిస్టు సమాజపు కళాత్మిక సంస్కృతి, సంపదలు ఈనాడు నిత్యజీవితంలో ప్రధాన పాత్రను ధరిస్తున్నాయి. సోవియట్ కళాకారులను అవలోకించినట్టయితే ప్రస్ఫుటంగా వ్యక్తమయ్యేది వాటి విపులత. బహుజాతుల దేశంలోజాతీయ కళలు- నందనవన పుష్పాలలా పెంపొందుతూ- వివిధ ముఖాల విస్తరిల్లుతూ, ఒక స్వజనత్మిక సమతాన్నిని సాధించుకొంటూ ఉండటం గమనార్హమైన అంశం. ఎన్నోకళారూపాలు, కొత్త,కొత్తశైలులు వ్యాప్తిస్తున్నాయి.

సోవియట్ నృత్యరీతులు ప్రపంచ ప్రసిద్ధిని ఆర్జించుకొన్నాయి లాక్షణిక నృత్యరీతులతోపాటు కొత్త, కొత్త జాన

(మిగతా 4వ పేజీలో)

కథానిక:-

## నిర్మల

రామనాథంగారి ఉత్తరం చూసేసరికి రామానికి ముచ్చెమటలు పోశాయి. తను నిర్మించుకున్న గాలిమేడలు కూలిపోతున్నట్లు వణికిపోయాడు. తను పెంచుకున్న ఆశాలతలు పెనుగాలికి ఊగిసలాడి తెగిపోతున్నట్లు కంపించిపోయాడు ఆ పుత్తరంలోని సంగతి వింటే నిర్మల ఎంత బాధపడుతుందోనని కుమిలిపోయాడు తామిద్దరు మనసారా చేసుకున్న ఆశాలన్నీ అడియాసలు కావలసిందేనా? తాము కంటున్న మధుర స్వప్నాలు కరగిపోవలసిందేనా? చేతిలోని ఉత్తరాన్ని పదేపదే చదువ సాగాడు "..... చాలా సంబంధాలు వస్తున్నాయి. వాటిలో నీకు నచ్చిన సంబంధాన్ని. మన తాహతుకు, వంశమర్యాదలకు సరితూగగల సంబంధాన్ని నిర్ణయించి యీ నెలలోనే వివాహము చేసేయ్యాలని మీ అమ్మపట్టుబడుతోంది. పరీక్షలవగానే యింటికి వస్తే అన్ని ఏర్పాట్లు చేస్తాను,"ఉపోద్ఘాతంతోను, ఉదాహరణలతోను ప్రారంభమైన ఉత్తరం యీ విధంగా ముగిసింది. రామనాథంగారు పాత కాలపు వాడైనా మూఢ విశ్వాసాలు, చాదస్తాలు లేవు, కాలంతో పాటు మారి పరిస్థితుల కనుగుణ్యంగా తమలోకూడామార్పు తెచ్చుకున్నారు. రామం అభిప్రాయం తీసుకోకుండా అలా ఒక నిర్ణయానికి ఎందుకువచ్చారో తెలియదు. ఇంతవరకు ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోతున్న రామానికి పది నిమిషాలుగా తన కెదురుగా వున్న కుర్చీలో కూర్చున్న శేఖర్ కనబడలేదు. వరధ్యానంలో శేఖర్ రావడం రామం గమనించలేదు, చివరకు విసుగుపుట్టి శేఖర్ రామాన్ని తట్టి పిలిచాడు రామం ఆశ్చర్యపోయాడు.

"ఎంతసేపైందిరా నీవువచ్చి. నేను గమనించనేలేదు" అన్నాడు రామం". "ఏరా బ్రదర్! ఈ రోజు ఏమైనకొంచం ఆముదం ఏమన్నా సేవించావా? ఇస్పేటు ఆసులా అలా విందేం ముఖం లేక ప్రేమ వ్యవహారేమన్నా పెడసి కొట్టిందా" అన్నాడు శేఖర్ "అబ్బ ఉండరా ఛస్తుంటే సంధి మంత్రమన్నట్లు అసలే మతిపోయి జేనేడుస్తుంటే మధ్య నీవేళాకోళమొకటి" అని విసుగ్గా అన్నాడు రామం. " అయితే కుమార్ రాజాగారికి ఏదో నిజమైన ప్రమాదమే వచ్చినట్లుంది. ఇంతకీ నన్నేమీ శ్యాసారధ్యం చేయమనవు కదా! మొన్న శర్మగాడి వ్యవహారంలో కట్టిన్న బొప్పి నెప్పియింకా తగ్గలేదు. ఒరేయి ఇడియట్ అసలు సంగతేమిటో చెప్పరా నాన్నక." అన్నాడు "శేఖర్! నిజంగానే పెద్ద సమస్య వచ్చిపడిందిరా. రోజులు హాయిగా వెళ్లిపోతున్నాయి. అనుకుంటూంటె మా నాన్న దగ్గర నుండి పిడుగులాంటి యీ పుత్తరంవచ్చి మా ప్రేమ నౌకను ఊగిసలాడించేస్తోంది. అర్జంటుగా తాళికట్టేసి అమాంతంగా పెళ్లి చేసుకోమంటున్నాయి. మావాళ్లు. ఈ ప్రమాదం నుండి తప్పించుకునే ఉపాయం చెప్పరాబాబూ! నీకు పుణ్యముంటుంది" అని ప్రాధేయపడ్డాడు" ఒరేయి గాడిదా! నీకు బుద్ధి లేదురా! లేకపోడే నిజేవంలా పెళ్లి చేసుకోరా వెధవాయీ అంటే నీలుగుతానేమిరా. నిన్నేమన్నా దుంగలెత్తమన్నారా దూలాలు మేయమన్నారా! వెంటనే వెళ్లాడేస్తే సరి" అన్నాడు శేఖర్ తీర్పుచెప్పే జడ్జిగారిలా మొహం పెట్టి. "ఏడి శావులేరా పూల్. ఇంత మాత్రం నాకు తెలియకనా, అసలు సంగతి పూర్తిగా తెలిస్తే నీవట్లా ఎగతాళి చేయవు" అని రామం అంటే "ఆ ఏడిచేదేదో త్వరగా కానీయి, తరువాత ఏమిచెయ్యాలో ఆలోచిద్దాము" అన్నాడు శేఖర్.

" రెండు సంవత్సరాలనాటి సంగతి. ఆరోజు ఇంటర్ పరీక్ష ఫీజు కట్టడానికి ఆఖరు రోజు. జీతాలు కట్టేచోట విద్యార్థులు, విద్యార్థినులు కిటకిటలాడుతున్నారు. నేనంతకు ముందే జీతం కట్టేశాను. విశ్రాంతి సమయంలో టీ త్రాగి వచ్చి కాలేజీ 'లాన్'లో కూర్చుందామని వెళ్లాను ఎప్పటి నుండి కూర్చున్నదో తెలియదు కాని నేను అక్కడకు వెళ్లగానే మొక్కల నీడలో కూర్చున్న నా సహాధ్యాయిని, నిర్మల లేచి అడుగుల్లో అడుగులు వేసుకుంటూ వెళ్లిపోబోయింది. ఆ రోజున నిర్మల కాలేజీకి రాలేదేమో అనుకున్నాను. కాలేజీకి వచ్చికూడా క్లాసుకు ఎందుకు రాలేదా అని ఆశ్చర్యమేసింది. స్వతహాగా చాలా ముభావంగా వుండేవాడినినేను. ఆడపిల్లలతో చనువు తీసుకుని మాట్లాడటమంటే తగని బిడియం. నిర్మల చాలా అందంగా వుంటుందనీ, క్లాసులో మంచి మార్కులు వస్తాయని, యానివర్సిటీ ఫస్టుగా రాగల అవకాశాలున్నాయని అందరూ అనుకునే వారు అందం గావున్న అమ్మాయిల్నంటికినీ ప్రేమించేశానను కోవడం, వారి దృష్టిని ఆకర్షించడానికి వికృత చేష్టలు చేయడం మనసీటు గోటులుచూచి ప్రతిఅమ్మాయి మనల్ని వరించేస్తుందను కోవడం మనకు చేతకాని పనులు అయినా ఆ పరిస్థితుల్లో ధైర్యం ఎలా వచ్చిందో తుమించు. భంగం కలిగించినట్లున్నాను. నేనే మరో చోటికిపోయి కూర్చుంటాను, అన్నాను 'అబ్బే! అదేమీ లేదండీ వెళ్లిపోవాలనే లేదాను. మీ రిక్కడే కూర్చోవచ్చును' అని వెళ్ళిపోబోయింది' అయితే క్లాసుకు రాక యిక్కడ కూర్చున్నా వెందుకు? అని కొరవగానే అడిగాను 'నాకీరోజుతో యీ కాలేజీతో ఋణం తీరిపోయింది పరీక్షకు కూర్చోబోవటంలేని నేను క్లాసుకు ఎందుకొరకు వెళ్ళాలి' అంది నిర్మల. నాకు ఆశ్చర్య మేచ్చింది. రెండు సంవత్సరాలు చదివిన పిమ్మట పరీక్షకు వెళ్ల నంటుందే మా అనిపించి' మిస్. నిర్మలా దయచేసి పరీక్షకు వెళ్ళక పోవడానికి కారణం చెప్పుతారా! 'నేను జీతం కట్టలేని నిర్భాగ్యురాల నండి రావలసిన పైకం చేతికందలేదు. అందుచేత చదువు చాలించి ఏదైనా నౌకరీ చూచుకుందామని వుంది'అంది తలవంచుకుని. ఆ పరిస్థితుల్లో ఆమెకు సహాయం చేయడమే మంత కష్టమైన పనికాదు. కాని నేను కాపాటుగా సహాయం చేయబోతే ఆమె ఆత్మాభిమానం దెబ్బతిని నిరాకరించవచ్చు. పర్యవసానంగా ఆమె జీవితంలో తుఫాను రేగవచ్చు. ఈ పరిస్థితుల్లో ప్రచ్ఛన్న మార్గంకంటే పరోక్ష మార్గ మవలంబించాలి. ఈలోగా ఆవిడ

రచన:
"రాణి"

కుటుంబ పరిస్థితులేమిటో తెలుసుకోవాలని ఉత్సుకత కలిగింది. చూడునిర్మలకు నాకు అభ్యంతరం లేకపోతే మీకువచ్చిన కష్టాన్ని నాతో చెప్పండి. మనస్సులో వున్న వ్యధను మిత్రులతో చెప్పితే కొంత ఉపశమనం కలుగుతుంది. కాగా నాకు చేతనైన సహాయం నేను చేస్తాను. ప్రిన్స్‌పాల్‌తోనూ, ప్రీఫిఫ్ కమిటి చైర్‌మన్‌తోనూ మాట్లాడి నేను చేయగలిగింది చేస్తాను. 'అబ్బే వద్దండి. ఈ నిర్భాగ్యురాలి దుఃఖంలో మీరెందుకు భాగం పంచుకోవాలి" అలా కాదు. భగవంతుడి దయవల్ల నాకే లోటూ లేదు. చీకూచింతాలేవు. నన్ను నీ ఆప్తుడినిగా తలచి నీ కొచ్చిన కష్టమేమిటో చెప్పు నిర్మలా ప్లీజ్' అని బ్రతిమ

Shaik Mahaboob



# ఈవారం గ్రహబలం

## 11-3-1962 నుంచి 17-3-1962 వరకు

### గ్రహస్థితి

కర్కాటకంలో రాహువు, మకరంలో శని కేతువులు కుంభంలో కుజ, బుధ, గురులు, మీన మీనములలో రవి, మీనంలో శుక్రుడు. వృషభ, మిథున, కర్కాటకాలిలో చంద్రుడు.

### మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీకు అన్ని విధాలా ప్రోత్సహంగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో మీకు ఎదురు ఉండదనే ధీమాతో ఎవరిని లక్ష్యం చేయకుండా తొందరపడడంవల్ల నిష్ఫలాలు విరోధాలు వస్తాయి. మిత్రులు మిమ్మల్ని ముఖస్తుతి మాట లలోచిక్కు వ్యవహారాలలో దింపడానికి ప్రయత్నిస్తారు. అటువంటి మనుష్యులతో జాగ్రత్తగా ఉండండి. పదిమంది మిమ్మల్ని గొప్పగా అనుకోవాలని మీరు ప్రగల్భాలు చెప్పుకుంటూ ఉంటారు. దానివల్ల అందరు హేళనచేయడంతప్ప ప్రయోజనం ఏమీఉండదు. మీరహస్యాలు మీ అంతరంగిక మిత్రులతోకూడా చెప్పవద్దు. డబ్బు ఇబ్బందు లుండవు. గొప్పవారిని గౌరవించడానికి డబ్బు ఖర్చు చేస్తారు. వారాంత మందు నిల్లు ఇను గురించి ఆందోళన కల్గుతుంది. కేమీషన్ భేదాలు లాభించును. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. గురువులవంటి పెద్దలనుకలుసుకుంటారు. ప్రయాణాలు భాగవు. ఇతరులతో జావళ్లకి వ్యవహార చిక్కులు ఇబ్బంది లేకుండా పరిష్కార మవుతాయి. వృత్తి వ్యాపారాలను ఇత కులమీద విడిచి పెట్టడంవల్ల చిక్కులు కల్గును. ఉద్యోగం గౌరవంగా గడిచి పోతుంది.

### వృషభం

కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

అవరోధాలు తొలగి పోతాయి. యోగకాలం ప్రారంభమైనది. యీ అవకాశాలను మీబుద్ధిబలంతో వినియోగించుకుని పైకిపోయే ప్రయత్నాలు చేయండి. లోగడఉండు అనుమానాలను మనసులో ఉంచుకోండి. అధికారములో ఉన్న అప్తులు మీకు సహాయ పడతారు. శత్రువును గురించి జేసే ప్రయత్నాలు ఫలదవస్తాయి. బయట నిలబడిన బాకీలు వసూలవుతాయి. స్థిరాస్తి లావాదేవీలు అభివృద్ధి ప్రయత్నాలు క్రమతేలకుండా పూర్తి అవుతాయి. మీతో విరోధంగా ఉన్న వ్యక్తులు మిత్రులుగా మారు తారు. కొందరు మీసాంగత్యం కోర వలానికి ప్రాకులాడుతారు. సంఘంలో మీ స్థానానికి విలువ పెరుగుతుంది. పేర్లు (బాటీలు) కొనడం అమ్మడం లాభిస్తుంది. స్పెక్యులేషన్‌లో నష్టంరాదు. మూడవ కాంట్రాక్టులు పొందడానికి, తమలో ఉన్న పనులు పూర్తిగా చేయ డానికి గ్రహబలం అనుకూలంగా ఉంది. తోబుట్టువుల ప్రయత్నాలు ఉత్సాహంగా సాగుతాయి. కుటుంబ జీవితం ఆనందకరంగా గడిచిపోతుంది. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు పెంచుతారు. ఉద్యోగంలో అభివృద్ధి ప్రయత్నాలకు అధికులనుండి సహాయం లభిస్తుంది. వారాంతమందు శుభవార్తలందుతాయి.

### మిధునం

(మృగశిర 3,4, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3)

మీకు ఉత్సాహం, అందుకు తగిన హుషారుంటుంది. ధైర్యంతో పెద్దపనులలో దిగుతారు. తీరాదిగిన తరువాత కార ణాంతరాలవల్ల మీరనుకున్నంత సులభంగా కనిపించదు. చిన్న విషయాలలో కూడా పేచీలు వస్తాయి. ఆదాయంలో మార్పులు కనపడక పోయినా ఖర్చులు అధికంగా అవుతాయి. సంతానవిద్యాభివృద్ధులు తృప్తి కల్గించును. వివాహాది శుభకార్య నిర్ణయాలలో అనుమానాలు తొలగిపోతాయి. ముఖ్యంగా ఆవేశంతో కూడిన పనులుచేయడం మంచిదికాదు. బంధువులను నమ్మతగిన సమయంకాదు. వారాంతమందు అనుకోకుండా సంఘ కార్యాలలో పాల్గొంటారు. కాంట్రాక్టు పనులలో అవరోధాలు తొలగి పనులు చురుకుగా సాగుతాయి. మీరు ఎదురు చూస్తున్న బాబులు, వార్తలు అనుకున్న సమయానికి అందవు. గృహస్థ జీవితంలో మీరు కోరినంత తృప్తి ఉండదు. స్పెక్యులేషన్ వంటి దురాశలకు పోవద్దు పొడిపంటలు మామూలుగా ఉండును గృహమార్పు అవసరాలుకల్గును. వృత్తి వ్యాపారాలు మీ శక్తిని పరీక్షిస్తాయి. ఉద్యోగం గౌరవంగా సాగిపోతుంది. 16,14,15 తేదీలు ముఖ్యమైనవి.

### కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్రేష)

భయాందోళనలు మనసులో పీడిస్తూ ఉంటాయి. ఏపని చేద్దామన్నా ఉత్సాహముండదు. మితుల్లో ప్రోత్సాహం కొంత వరకు ఉపశమనాన్ని కలుగ చేస్తుంది. దైనందిక వ్యవహారాలు గౌరవ ప్రదంగా సాగుతాయి. రాబడి పెరుగదు. రావలసిన పైసలు అనుకున్న ప్రకారం అందవు. కుటుంబ ఖర్చులు శక్తికి మించి పెరుగుతాయి. ఇష్టం లేకపోయినా వ్యయాలాలు చేయవలసి ఉంటుంది. బంధువులతో అంటీ ముట్టకుండా ఉండా మన్నా ఉండ నీయరు. ఏదో పనులు కల్పించుకుని మీకు తీరిక లేకుండా చేస్తారు. కోపం, విసుగుదల పెరుగుతుంది. పిల్లల విద్యాభివృద్ధులు ఆందోళన కల్గించును. కవులుదార్లతో ఘర్షణలు పెంచుకోవద్దు. చట్టా వ్యాపారం వంటి దురాశలకు దింపడాని ఒక అప్తుడు ప్రోత్సహ కూపరుస్తారు. కాని మీ జాగ్రత్తలో మీరుండడం మంచిది. అర్థిమంట్లు, కాంట్రాక్టు పనులకు కాలం కలుగలేదు. చేసిన తప్పులు సవరించు కోవడంతో కాలం గడచిపోతుంది. భాగస్తులతో

### సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

మీకు ఆశయములు మెండు. శక్తిమకు లోపం లేదు. అందరూ ప్రోత్సహిస్తారు. చివరికి చేసిన కృషి ఫలించదు. మీరు నిస్పృహ పడకుండా కాలు నిలదొక్కుకుని ఉండండి. కొద్ది కాలంలో అనుకూల వాతావరణ కల్గుతుంది. కుటుంబంలో మీ మాటకు ప్రస్తుతం విలువ ఉండదు. కష్టపడినా మిమ్మల్నే నిందిస్తారు. ఊరి వ్యవహారాలు మీద పడతాయి. అందరు దండగ చాకిరి చేయించు కుంటారు. మీకు లాభం లేకపోగా చేతి చమురు వదులుతుంది. సంఘ రాజకీయాలకు దూరంగా ఉండండి. ప్రయాణాలు చేయడం మంచిది. పిల్లల ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. ఖర్చులు పెరుగుతాయి. మీదు ఇవ్వవలసిన బాకీదారుల వత్తిడి పెరుగుతుంది. భాగస్తులతోను పాలివార్లతోను అభిప్రాయ భేధాలు రావచ్చు. వ్యాపారంలో పెట్టుబడులు పెంచే సహసం కాదు. దైనందిక వ్యాపార వ్యవహారాలు సామాన్యంగా నడిచి పోతాయి. దూర బంధువుల నుండి ఆందోళనకరమైన వార్తలు వచ్చును. నౌకర్లతోను, రైతులతో జాగ్రత్తగా ఉండండి. కాంట్రాక్టు పనులు మీ అంచనా ప్రకారం సాగవు. అధికార్ల వల్ల అనుమానాలు వచ్చును.

### కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2)

గ్రహబలం బాగుంది పరిస్థితులు అనుకూల మార్గానికి వచ్చి కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. మీతో వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులు మీకు హితులవుతారు. లోగడ అనుమానంతో హాయిదా వేసేసిన పనులు తిరిగి ప్రారంభ మౌతాయి. కోర్టు కచ్చేరి వ్యవహారాలు అనుకూలించును. ఆర్థిక వృద్ధి కల్గుతుంది. రాజకీయాలలో మీ ప్రయత్నాలను అందరు ఆమోదిస్తారు. పిల్లల ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. వారి విషయం గురించి ఖర్చు పెరుగుతుంది. ప్రయాణాలు సాగవు. అప్పుడప్పుడు మిమ్మల్ని గురించి ఇతరులు దురభిప్రాయ పడుతున్నారేమోననే అనుమానాలు కల్గుతుంది. భాగస్తులతో ముఖ్యమైన సమస్యలు పరిష్కరించుకుంటారు. గవర్నమెంటుకు సంబంధించిన టాక్సులు వగైరా పేచీలు సర్దుకుంటారు. కాంట్రాక్టు పనులయందు ఉత్సాహం పెరుగుతుంది. నౌకర్లను పెంచుతారు. అధికారుల సహాయం పొందుతారు. పొడి పంటలు అభివృద్ధి పరుస్తారు. విందులు, విహారాలలో కాలక్షేపం చేస్తారు. విద్యావ్యాసంగాలలో అభిరుచి పెరుగుతుంది. కుటుంబంలో ఆనందంగా గడిచిపోతుంది. వృత్తి వ్యాపారాలు పెట్టుబడి పెంచి అభివృద్ధి పరుస్తారు. ఉద్యోగ ప్రయత్నాలకు మీరు కోరిన సహాయం లభిస్తుంది. ప్రారంభంలో కొద్ది చికాకులు వచ్చి సర్దుకుంటాయి.

### తుల

(చిత్త 3,4 స్వాతి, విశాఖ 1,2,3)

జీవితంలో సమస్యలుతీరయి పరవాలేదు అని ధీమాగా కాలం గడిపే సమయంకాలేదు. మీకు పైకి భోగ్యకి నికి కావలసి విజ్ఞానం ఉత్సాహం ఉన్నా వాటిని ప్రశాంతంగా ఉపయోగించడానికి అవకాశాలు లేవు. ఉన్నదానితో సంతోషపడతాసుంటే ఏవో సమస్యలు ఎదురౌతూ ఉంటాయి. స్వతంత్రించి తెంపుచేసి సర్దుబాటు చేయడానికి అధికారులు అవరోధాలు కల్పిస్తారు. దానితో విరక్తి విసుగుదల కల్గుతుంది. నిత్యం పోటీ లెదురౌతూ ఉంటాయి. కొందరు ప్రతికూలులు మీ మీద పగ తీర్చుకుందామనే ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీలో ఉన్న గొప్పతనం ఏమిటంటే మీ గుండె ధైర్యం వల్ల దేనికి కెక్కుచెదరరు. అదే మిమ్మల్ని కాపాడుతుంది. ఆర్థిక ఇబ్బందులుండవు కుటుంబ విషయాలలో మీకు ఆనందం సుఖం ఉంటుంది. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోండి. తప్పనిసరి అయితే తప్ప ప్రయాణాలు చేయడం మంచిదికాదు. వృత్తి వ్యాపారాల

### వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ జ్యేష్ట)

గ్రహముల అనుకూలత తక్కువగా ఉంది. మీరు ఒక విధంగా ప్రయత్నిస్తే ఫలితం ఇంకో విదంగా ఉంటుంది అందరిని సులభంగా నమ్మి మోసపోతారు. మీ మంచితనాన్ని ఇతరుల బలహీనతగా భావించి వారి స్వప్రయోజనాలకు ఉపయోగించు కోవడానికి ప్రయత్నిస్తారు. తగువులు తంటాలు తెచ్చిపెట్టే మనుష్యులనుదూరంగాఉంచండి. రాజకీయాలలో కొంత ప్రతికూల వాతావరణ కనపడుతుంది. అనవసరపు పట్టుదలలకు పోయి వృథా శ్రమపడడం మంచిది కాదు. దానివల్ల సాధించేది ఏదీ లేక పోయినా శ్రమ దండుగ ఖర్చులు మిగులుతాయి. కోర్టు కచ్చేరి పనులకు ఆటంకాలు వచ్చును. సాధ్యమైనంత వరకు తటస్థంగా కాలం గడిపే ప్రయత్నం చేయండి. కుటుంబ విషయాలలో తృప్తి ఉంటుంది. దూరపు బందువుల ఆరోగ్యం బాగుండదు. ఆదాయం పెరిగే అవకాశాలు కన్పడవు. ఖర్చులు ఎక్కువౌతాయి. వృత్తి వ్యాపారాలు క్రమ కల్గించును. లాభాలు కనపడవు. ఉద్యోగంలో విసుగుదల చెందుతారు. వారం ప్రారంభంలో ఉన్న ఉత్సాహం చివరకు ఉండదు.

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

మీకు విలుకుబడి గౌరవం బాగుంటుంది. మీ మంచితనమే ఇందుకు కారణం, లోగడ ఉన్న అనుమానాలు తీరి ముందుకు పోకల్గుతారు. మిత్రుల ప్రోత్సాహం సహాయం ఉంటుంది. ఒక పెద్ద పని ప్రయత్నించి సాధిస్తారు. చిత్రమైన మార్పులువచ్చి పురోభివృద్ధికి అనుకూలంగా ఉండును. కుటుంబంలో మెరుగుగా ఉంటుంది. పిల్లల విద్యాభివృద్ధులలో తృప్తి కనిపించును. కవుల్ల కదపాలు వ్రాయించడం పూర్తి అవుతుంది. దూర బంధువుల నుండి శుభవార్తలు వచ్చును. రాజకీయ వాతావరణం ఉత్సాహంగా ఉంటుంది. కోర్టు కచ్చేరి వ్యవహారాలు అనుకూలించును. ఆర్థిక వృద్ధికి అవకాశాలు కల్గును. కాంతవరకు ఇతరులకు ఇవ్వవలసిన బాకీలు సర్దుబాటు చేస్తారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దాన ధర్మాలు చేస్తారు. ఇంజనీర్లకు, కమీషన్ వేరస్తులకు లాభకరంగా ఉండును. బంధు గృహములలో శుభములను గురించి ఆలోచనలు జరుపుతారు. పొడిపంటలు సమృద్ధిగా ఉండును. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగంలో మీ ప్రయత్నాలకు అధికారుల సహాయం ఉంటుంది. 16,17 లలో త్రిప్పట, డబ్బు ఖర్చు కనపడుతుంది.

### మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ట 1,2)

ఈ వారంలో మార్గం కొంచెం సుముఖంగా కనపడుతుంది. అధికారులతో అనుమానాలు పోయి వారి అభిమానం సంపాదిస్తారు. వివాహాలలో జయం కల్గుతుంది. మీ స్వంత పనులు ఎన్ని ఉన్నా ఇతరుల పనులంటే ఉత్సాహంగా చేస్తారు. ఆదాయంతో పాటు ఖర్చులు కూడా పెరుగుతాయి. భూగృహ వసతులు అభివృద్ధి చేయకల్గుతారు. శుభ కార్యాలలో చేసలకు కాలం అనుకూలంగా ఉంది. వారాంతమందు ఒక అపురూప మిత్రునికలుసుకుంటారు. శుభ వార్తలు వస్తాయి. జూబులు వ్రాయడం వల్ల ప్రయాణావసరాలు కలుగకుండా కొన్ని పనులు పూర్తి అవుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది. విద్యార్థుల కృషికి ఫలితం పొందే కాలం సమీపించింది. గొప్పవారితో సమాలోచనలు జరుపుతారు. ఆడంబరాలు ఎక్కువ. కాంట్రాక్టు పనులలో అధికారులకు సంతోషం కలిగే విధంగా నడుచుకుంటారు. అందువల్ల పనులలో లోపాలు ఉన్నా సర్దుబాటు అవుతాయి. ప్రారంభంలో కొద్ది ఆశాంతి కల్గించే సంఘటనలు కల్గినా క్రమంగా వాటి తట అవి సమసి పోతాయి. వృత్తి వ్యాపారాలలో మీ కృషి ఫలిస్తుంది. ఉద్యోగం మర్యాదగా సాగిపోతుంది.

### కుంభం

(దనిష్ట 3, 4, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3)

చేపలం న్యాయమార్గాన్ని పోదా

## మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు .... .... .... .... ....
ప్రశ్న .... .... .... .... ....
పుటినస్థలము పేరు.... .... .... .... ....
సమయము .... .... .... .... ....
పుట్టిన తేది .... .... .... .... ....
విలాసము .... .... .... .... ....

## నిర్మల

(కు పేజీ తరువాయి)

తృరాలలోను చాలా ఆత్మీయులమై పోయాము. నిర్మలా నేను ఒకరినివిడి ఒకరము ఉండలేం. పరిస్థితికి వచ్చాము ఇంటర్‌తో అని వేలుపలదన్న నిర్మలను ఆమె తల్లిని అతికష్టం మీద ఒప్పించి బి. ఎ. వరకు నీవు చదువు చెప్పించాను. ఈ సంగతి మా ముగ్గురికి తప్ప వేరెవ్వరికీ తెలియదు. ప్రణయావేశంలో ఎన్నో కలలు కన్నాము. ఎన్నో ప్రణయాలు చేసుకున్నాము. మా ప్రణయానికి, ప్రమాణాలకు నిర్మల తల్లి ఆమోద ముద్ర లభించింది. ఎల్లప్పుడు నా సుఖమునే కోరే నా తల్లి దండ్రులు ఆశ్యం తరం చెప్పలని విశ్వసించాను. పరీక్షలైపోగానే యింటికి వెళ్ళి వాళ్ళ అనుమతిపొంది వివాహానికి వెంటనే ఏర్పాట్లు చేయాలను కున్నాను. ఈలోగా రేపో బయలుదేరాలనుకుంటుండగా ఈ ఉత్తరం వచ్చి పడింది. నాకున్న భయమల్లా ఒకటే. మావాళ్ళకు తమతో తూగగల సంబంధం కావాలి. అందరి ముద్దుముచ్చటలు తడితర లాంచనాలు సక్రమంగా ఒరుపగలిగిన స్థితి మంతులై ఉండాలి. అవి లోపిస్తే వాళ్ళు బాధపడుతారు. నేను నిర్మలను వివాహ మాడితే అవన్నీ వీలుకావు. వీలుకాకపోతే వాళ్ళు అంగీకరించకపోవచ్చు. "శాశ్వతకా రొప్పించక" అన్నట్లుగా ఏదైనా "మధ్యే మార్గం" సూచించరా బ్రదర్" "పోరి పిడుగా! పైకి నంగనాచిలా కనుపిస్తూ ఇంత కథ నడిపించావురా! సరే! వెయ్యి అబద్ధాలాడైనా ఒకరిఇల్లు నిలబెట్ట మంటారు. ఏదో ఉపాయం ఆలోచిస్తాలే. అయితే నీ ప్రయాణం ప్రస్తుతానికి వాయిదా వెయ్యి. మళ్ళీ వచ్చి కలుస్తా. జాగ్రత్తగా వుండు "అని శేఖర్ వెళ్ళి పోయాడు.

* * *

"కుమారుడు ప్రేమాదాపస్థ-వెంటనే నా వాళ్ళి జి. టి. కి స్టేషనులో కలుస్తాను-శేఖర్" అన్న తంతి చూచింతే తడవుగా రామనాథంగారు కంగారుగా బి. టి. కి బయలుదేరి భార్యా సమేతంగా వచ్చేశారు. అన్నప్రకారంశేఖర్ వాళ్ళను కలుసుకున్నాడు. "నాయనా! మావాడికి ఎలావుంది ఎక్కడవున్నాడు. వెంటనే మమ్మల్ని వాడిదగ్గరికి తీసుకెళ్ళు. నీ తంతి చూచినప్పటినుండీ మాకు కాళ్ళు చేతులూ ఆడటం లేదు ఒక్కగానొక్క బిడ్డ. ఎలావున్నాడో ఎమో? త్వరగా తీసుకెళ్ళు బాబూ. నీకు ముణ్యముంటుంది" అని రామనాథంగారు ఆతృతతో దీనంగా బ్రతిమాలుతుంటే శేఖర్ చాలానిగ్గుపడాడు తను చేసిన పని మంచిదికాదేమోనని వెంటనే అసలు సంగతి చెప్పేసి క్షమాపణ కోరాలనుకున్నాడు. కాని ఇంత వరకు వచ్చాక అలా చేస్తే తను నవ్వుల పాలవడమే కాక మిత్రద్రోహం కు చేసిన వాడవుతాడు. అందుకని తనను తాను సంభాళించుకుని "బాబుగారూ మీకేమీ ఖంగారు పడకండి మీవాడి కొచ్చిన పరవా ఏమీలేదు. నిశ్చింతంగా వున్నాడు. ఇప్పుడే వాడిదగ్గరికి పోవడానికి వీలువడదు. ప్రస్తుతానికి మాలా డ్జికి పోయి విశ్రాంతి తీసుకుని సాయంత్రం వెళ్ళి కలుసుకుందాము. మీరు దిగులు మాని నిశ్చింతంగా వుండండి"అని ధైర్యంచెప్పి తన లాడ్జికి తీసుకెళ్ళాడు. స్నానాలు చెయ్యమని చెప్పి హోటలు నుండి భోజనం ఏర్పాటుచేసి తిన్నగా నిర్మలయింటికి వెళ్ళాడు బరిగినదంతా వివరించి వాళ్ళ సహాయం కోరాడు. వారిని నమ్మతిపరచి నిర్మలను తీసుకు వచ్చి, తన బంధువుల అమ్మాయిగా పరిచయంచేసి, వారికి తోడుగా వుంటుందని చెప్పి, తిరిగి కలుసుకుంటానని చెప్పి రామనాథంగారివద్ద శెలవు తీసుకుని శేఖర్ బయటకు వెళ్ళాడు.

నిర్మలను చూడగానే రామనాథంగారికి ఒక విధమైన అనిర్వచ్చనీయమైన అనుభూతి కలిగింది. ఆత్మీయత పెల్లుబికి వచ్చింది. నిర్మలఅగుణరూపములకు,విద్యాబుద్ధులకు, మాటలతీరుకు రామనాథంగారు మురిసిపోయి భార్యతో "ఎమే! ఈ అమ్మాయిని చూశావా? ఆ నెమ్మది తనమూ, ఆ అణకువ, పెద్దలయందు చూపే భక్తి గౌరవాలు ఈనాటిపిల్లల్లో అరుదుగా కనిపిస్తాయి. ఇటువంటి సద్గుణశీల మన యింటికోడలైతే మన యిల్లు ఎంత కళకళలాడుతుందో"అని సమాధానం కోసం భార్యకేసిచూశారు. "సరిగ్గా నాకు కలిగిన కోరికే మీకూ కల్గినది. కాని మీతో ఆమాటే అనడానికి నాకు ధైర్యం చాల లేదు,వాళ్ళ కుటుంబ విషయాలన్నీ కనుక్కున్నావా. వాళ్ళు చాలా పేరవాళ్ళట. తండ్రి లేడట. బి. ఏ వరకు చదివిందట. ఒక యిల్లు ఆ చదువు మినహా వేరే ఆస్తి లేదట. అయితేనేం. పిల్ల చాలా చురుకైంది తెలివైందిగా. ఇంతవరకువచ్చాక నా మనస్సులో వున్నమాటచెప్పేస్తాను. పిల్ల లక్షణంగా వుంది. నాకు నచ్చింది. కట్నాలు కానుకలు లేకపోతేనేం. మన కేకావలసినంత వుంది. మన కొకకొడుకే చేమిటి? కులగోత్రాలు సరిపోతే యీ పిల్లను తప్పక కోడలుగా చేసుకోవలసిందే. మీ కిష్టమైతే యిప్పుడే వాళ్ళింటికి వెళ్ళి వాళ్ళమ్మతో అన్నివిషయాలు మాట్లాడి వద్దాము ఏమంటారు?" అన్న దానికి రామనాథంగారు వెంటనే అంగీకరించారు. తలుపుకు తాళంవేసి నిర్మలను తీసుకుని టాక్సీలో వాళ్ళింటికి వెళ్లారు, గుమ్మంలో కారాగానే సరికి నిర్మల తల్లి ఎవరా అని బయటికి వచ్చి రామనాథంగార్ని గుర్తు పట్టి "మీరా అన్నయ్య! ఎన్నాళ్ళకు మేము జ్ఞాపకం వచ్చాము. రావమ్మా పదినా! అంతా కులాసాగా వున్నారా? ఇలా దారి తప్పి వచ్చారే! అయితే మా అమ్మాయి మీ కేలా తెలుసును? అయ్యో నా తెలివితెల్లారిపోను. పీఠిలో నిలబెట్టే మాట్లాడుతున్నాను. రండమ్మాలోపలికిరండి. అమ్మాయీ మీ అత్తయ్యగారిమామయ్యగారి కాళ్ళకు నీళ్లియ్యమ్మా!అని గుక్క తిప్పుకోకుండా మాట్లాడేసింది. రామనాథంగారు అంతా గ్రహించేసిభార్యకేసి చూసి నుదటిమీద చేయడంనిర్మల పసిగట్టేసింది."అయితే పదినాపిల్లలేరమ్మా?ఎంతమంది పిల్లలు? ఏంచేస్తున్నారు. "అని అడిగింది నిర్మల తల్లి."మాకు ఒక్కడే కొడుకమ్మా. ఈ వూళ్లోనే కాలేజీలో బి. ఏ చదివి పరీక్ష కెళ్లాడు. ఏదో ప్రమాదంగా వుంది. వెంటనే బయలు దేరి రమ్మని శేఖర్ అన్నాయన నిన్నతంతి నిచ్చాడు. బిలుచున్న పాటుగా బయలు దేరి వచ్చాము. యింత్రతంవరకు మావాడ్ని రలవడాలి వీలు కాదని చెప్పి, నిర్మలను మాకు తోడుగా విడిచి వెళ్లాడు. ఎవరమ్మాయో ఏమిటో తెలియలేదు. మాకు కొండంత బరువు తీరినట్లయింది. మన మందరము తిరిగి ఒకట్రుపోవాలి. నిర్మలను మా ఇంటి కోడలుగా చేసుకోవాలని ఉంది. మీ అభిప్రాయం కూడా తెలుసైతే సంతోషం. మాయింత్రం అబ్బాయిని చూచి వచ్చాక మాట్లాడుకుందాము. ఎలా వున్నాడో ఏమిటో. సుఖంగా వున్నాడు నిశ్చింతగా వుండండని చెప్పి వెళ్లాడు. శేఖర్." పరిస్థితి ఇంతవరకూ వచ్చాక ఇంకా దాచిపెడితే బాగుండదని అసలు సంగతంతా పూసగ్రుచ్చినట్లు నిర్మల తల్లి చెప్పేసింది. "నన్నే హితునికి సహాయంచేయాలనే ఉద్దేశ్యంతో శేఖరే యిలా చాటక మాడాడు. మీ వాడికేం ప్రమాదం రాలేదు. పైగా తంతిలో మీ కుమారుడు కని ఎక్కడుంటే? "కుమారునకు" అని వుందిగా. ఇక బెంగమానండి. మీవాడు తన లాడ్జిలో మత్తుగా నిద్రపోతుంటాడు" అని చెప్పింది. ఇదంతా విజయవాడలో అర్ధంగాక తికమక పడ్డారు. రామనాథంగారు. వీళ్లందరు కలిసి తనను వాజమ్మను చేసి ఆడించినందుకు చాలా కోపం మొచ్చింది. అయితే తాము కోపంగా చేసుకోదలచింది. తనకు మేనకోడలు పైగా తన కొడుకు వలచినదీ అని గ్రహించి తమని తాము సంభాళించుకున్నారు, జరిగిన దానికి లోపల సంతోషించినా పైకి కోపమును నటించి చిన్న నాటకం మాడి వారి ఎదుటకు పైత్తు పేయాలను కున్నారు. వెంటనే అందరినీ పకంగా దులిపేస్తూ పెద్ద పెద్ద అంగలుపేస్తూ బయటకి వచ్చి నిలుచున్నారు. అందరూ తెల్లబోయారు. నిర్మలను బయటకు పిలిచి చెవులో ఏదో చెప్పి ఒక టాక్సిని కేక వేశారు. తిన్నగా రామం లాడ్జికి వెళ్లారు. నవలచదువుకుంటూ కూర్చున్న రామం తండ్రిని చూచి విస్మాంత పోయి నోట మాటే రాలేదు. కదురు లేకుండా తలవని తలంపుగా వచ్చిన తండ్రిని చూచి తబ్బిబ్బై పోయాడు. రామనాథంగారు ఏమీ జరగనట్టే కుశల ప్రశ్నలు అయిం తరవాత "అబ్బాయీ! తెలవలిచ్చారని తెలిసింది. నువ్విక్కడవుండగానే వచ్చి ఒక చిన్న పని పూర్తి చేద్దామని యిలా వచ్చేశాను. జాబు వ్రాయడానికి కూడా వ్యవధి లేక పోయింది. ఈ వూరునుండి నీకు ఒక పెండ్లి సంబంధం వచ్చింది. పిల్లను చూసి నీకు నచ్చితే మిగతా విషయాలు సర్దుబాటు చేసుకోవచ్చు. ఈ వూరే వచ్చి చూస్తామని తెలియ పరిచాను నీవు వెంటనే దుస్తులు వేసుకుంటే పెళ్లి చూసివద్దాము" అన్నారు. రామానికి ఎక్కడలేని దుఃఖం ముంచుకొచ్చింది. ఉపకారం చేస్తానని చెప్పి వెళ్ళిన శేఖర్ జాడ తెలియలేదు. ఏం పథకం పేశాడో తెలియదు. తండ్రితో కాదని వాదించి వెగ్గలేడని తెలుసుకున్నాడు. పిల్లను చూచి వచ్చినంత మాత్రాన పోయేది ఏ మీ లేదు. చూచిన తరువాత నచ్చలేదనవచ్చుగదా అనుకొని వెంటనే దుస్తులు వేసుకుని తయారై తండ్రి కొడుకులిద్దరూ తిరిగి అదే టాక్సీలో బయలుదేరారు. రామం ఆలోచనలు ఎక్కడోవున్నాయి. తండ్రిగారికి ఎలా నచ్చు చెప్పడమా, నిర్మలను వివాహం చెసుకోవడానికి ఎలా ఒప్పించడమా అనే ఆలోచిస్తూ టాక్సీ ఎటు వెళ్ళుతున్నదో గమనించ లేదు. టాక్సీ తిన్నగా నిర్మల యింటి ముందు ఆగింది. రామానికి ముచ్చెమటలు పోశాయి. పైకి ఏమీ తెలియని వాడిలాగే నటించ సాగాడు. హాలు బాగా అలంకరింపబడివుంది. తండ్రి కొడుకు లిద్దరూ దేరోపాసోపాలో కూర్చున్నారు. నిర్మల తల్లి వారు రావడం గమనించి లోపలికి వెళ్లి పోయింది. ప్రక్కింటి ముత్తైదువ ఆకావిడ నిర్మలను చెయ్యి పట్టుకుని తీసుకువచ్చి వారికి ఎదురుగా వున్న వేరొక సోఫాలో కూర్చోబెట్టింది. నిర్మలను చూచేసరికి రామానికి సంతోషం ఉక్కిరి బిక్కిరి చేసేసింది. ఆలస్యం చేయకుండా తండ్రితో "నాకు పిల్ల నచ్చింది. నాన్నా" అనినసిగాడు. అదే సమయంలో రామంజాడ, వాళ్ల తల్లి దండ్రులు జాడ తెలియక వెతుక్కుంటూ శేఖర్ అక్కడికి వచ్చి నిశ్చాంత పోయాడు. తను వేసుకున్న పథకం వ్యర్థమైపోయిందేలనుకున్నాడు. నిర్మలను లోపలకు తీసుకెళ్లమని రామనాథంగారు సంజ్ఞ చేశారు. "పిల్ల నీకు నచ్చింది కనుక, కట్నం కానుకల నిమిత్తం లేకుండానే పెండ్లికి ఏర్పాట్లు చేసేస్తాను. ఇప్పుడే తాంబూలాలు పుచ్చుకుందాము. అనిఅంటూనే గుమ్మంలోనే నిలబడి పోయిన శేఖరాన్ని చిరునవ్వుతో ఆహ్వానించారు. స్వయవరం సవ్యంగా ముగియటంతోనే శేఖర్ తను చేసిన పనికి రామనాథంగారికి క్షమాపణ చెప్పుకున్నాడు. జరిగిందంతా విని నకికి రామానికి నవ్వాగింది కాదు. చిలబిలమంటూ నిర్మలా, ఆమె తల్లి రామం తల్లి అందరూహాల్లోకి వచ్చారు, శేఖరే పెళ్లి పెద్దగావ్యవహరించినిశ్చయ తాంబూలాలుయిచ్చిపంచేశారు అంతవరకు లేనిదిఎలా వచ్చిందోనిర్మలకుఎక్కడలేని సిగ్గూ ముంచుకొచ్చి లోపలికి తుర్రుమంది.

## ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థికాభివృద్ధి మండలి సమావేశం

టోకియో. మార్చి 10

ఆసియాలో ఆర్థికాభివృద్ధిగురించి చర్చించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం జరుపుతున్న ఆసియా దూరప్రాచ్య ఆర్థికసంస్థ 19వ సమావేశంలో సభ్యుల చర్చలు నిన్నటితో సమాప్తమయాయి. వ్యవసాయిక, ఆర్థికాభివృద్ధిని పెంచే సమావేశపు అజెండాలో చేర్చారు.

జర్మా ప్రతినిధి వైనయన్ ఈ చర్చలను సమీక్షించి ఆసియాదేశాలలో ఆర్థికాభివృద్ధిని త్వరితగతిని సాధించుటకు ఎటువలనన్నదే ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యయనీ అందువలన ఈ అభివృద్ధిని సాధించుటానికి ప్రాంతీయ సహకారాన్ని ఏర్పరుచుటం తను కాంక్షిస్తున్నట్లు వివరించారు.

ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థికాభివృద్ధి సంఘంలో ప్రవేశాన్ని కోరుతూ కార్యదర్శికి ఉత్తర వియత్నాం నేడొక కేబుల్ ను పంపించింది. కాని ఈ దరఖాస్తుపై ఇంకో ఓటింగ్ మాత్రం తీసుకొనబడలేదు.

## బెంగాలీనటి కజారీగుహ మృతి

బెంగాలీ చిత్రసీమలో పేరుగడించిన కజారిగుహఅనే నటి నర్సింగుహోములో ప్రసవించి, ఒకబిడ్డనుకని చనిపోయింది. ఈమె భర్తనర్సింగుహోము డైరెక్టర్లలో ఒకరు.

కజారీ ఇదివరలో 'హారానోసుర్' 'దీప్ జ్వాలెజై' 'సతీహార' అనే చిత్రాలలో నిటించి ప్రఖ్యాతి గడించింది. ఈ మధ్యనటించిన చిత్రం 'ద్విచక్ర' యింకా విడుదల కాలేదు.

ఈమె ఒక ఆంగ్లయువతికి, బెంగాలీ వ్యక్తికి పుట్టినది ఈమెభర్త యిప్పుడు క్రిమింగ్ హామ్‌లో వుంది.

# చిత్రభూమి

## ఉత్తమ కుటుంబగాథ "ఘరానా"

జెమినీవారి సరకొత్త హిందీ చిత్రం "ఘరానా" బంటగరాలలో ఈ నెల 9వ తారీఖున విడుదలైనది.

విజయి సంస్థగ